

బీఆర్ఎస్‌లో చేరిన టీక్యాతండావాసులు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే..

- బీఆర్ఎస్‌లో చేరిన టీక్యా తండా వాసులు
- మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ

పెద్దవంగర, నవంబర్ 1 : కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలేనని పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ అన్నారు. బుధవారం మండలంలోని మోత్యా తండా జీపీకి చెందిన టీక్యా తండా వాసులు బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీల కట్టు కథలు నమ్మవద్దని, ప్రలోభాలకు లోను కావొద్దన్నారు. పేదల సంక్షేమం కోసం పని చేసే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ అధికార కాంక్షతో ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు సహకారంలో తండాల అభివృద్ధితో పాటు ప్రత్యేక గ్రామ పంచాయితీలను చేయడం జరిగిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశామన్నారు. బీఆర్ఎస్ ను ప్రజలు ఎంతగానో ఆదరిస్తున్నారనీ, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసేందుకు రెడీగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మోత్యాతండా సర్పంచ్ భీమానాయక్, బీఆర్ఎస్ నాయకులు దస్రు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై సంతోష్‌కుమార్

## బాల్య వివాహాలను నివారించాలి

### ఎస్సై సంతోష్‌కుమార్

చిన్నగూడూరు, నవంబర్ 1 : బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై సంతోష్‌కుమార్, వెటర్నరీ వైద్యాధికారి లక్ష్మి కోరారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 14ఏండ్లలోపు పిల్లలతో పని చేయిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



గరుడ సేవ నిర్వహిస్తున్న భక్తులు

## వేట వేంకటేశ్వర స్వామికి గరుడసేవ

గార్ల, నవంబర్ 1 : వేట వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామికి గరుడసేవ నిర్వహించారు. తెప్పోత్సవం అనంతరం మరుసటి రోజు స్వామికి గరుడసేవ చేస్తారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమర్ చంద్, కవి, రచయిత బూడిద అరుణ్ గౌడ్, బూడిద రాణి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం వాసికి డాక్టరేట్



వెంకటేశ్వర్లు

బయ్యారం, నవంబర్ 1 : మండల కేంద్రానికి చెందిన మబ్బు వెంకటేశ్వర్లు డాక్టరేట్ పట్టా పొందాడు. అంతర్జాతీయ సంబంధాల విభాగం భారత్-జపాన్ దౌత్య సంబంధాలు, ఆర్థిక వ్యవస్థపై పరిశోధన పత్రాన్ని ప్రొఫెసర్ కావేరి బెంజిమెన్ ఆధ్వర్యంలో పూర్తి చేశాడు. మంగళవారం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ కాన్వకేషన్ కార్యక్రమంలో పిహెచ్‌డీ పట్టాను అందుకున్నాడు. వెంకటేశ్వర్లు డాక్టరేట్ పొందడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలం

- సీఎం కేసీఆర్ పాలనలోనే సాధ్యం
- దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిన రాష్ట్రం
- ఇక్కడ విపక్ష పార్టీలకు స్థానం లేదు
- ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీలు గల్లంతే
- నియోజకవర్గమే నా కుటుంబం
- బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాలి
- డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్



మరిపెడలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, నవంబర్ 1: సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలం అందిందని బీఆర్ఎస్ డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మరిపెడలో చిన్న గూడూరు, మరిపెడ మండలాలకు చెందిన పార్టీ శ్రేణులతో సమావేశం మండల అధ్యక్షుడు రామ సహాయం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలోనే వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో విశేషమైన పురోగతి సాధించిందన్నారు. రాష్ట్రం దేశానికి అన్న పెట్టేలా అన్నపూర్ణగా ఎదిగిందని పేర్కొన్నారు. రైతుబంధుతో రాష్ట్రంలో 65 లక్షల రైతు కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. 24గంటల విద్యుత్ సరఫరా, చివరి ఆయకట్టు వరకు గోదావరి జలా లు వస్తున్నాయని పేర్కొన్నారు. హనుమంతుడు లేని ఊరు.. కేసీఆర్ సంక్షేమం పొందని గ్రామం లేదని అన్నారు. రాష్ట్రంలో ఓటడిగే హక్కు బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఉందని.. వేయాల్సిన నైతిక బాధ్యత విజ్ఞులైన ఓటరు దేవుళ్లకు ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రాన్ని దోపిడీ చేసేందుకు గోతికాడ నక్కల్లా కూర్చుని ఎదురుచూస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలపై నోరువిప్ప ని నాయకులు తెలంగాణకు ఏం చేస్తారని నిలదీశారు. ఓటుకు నోటు దొంగ, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కాంగ్రెస్ చేతులు కాల్చుకుందని, బీజేపీ కమలం తెలంగాణలో వాడి పోనుంద న్నారు. కనీసం డిపాజిట్లు దక్కించుకోవడమే లక్ష్యంగా పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధు రైతుల ఖాతల్లో జమ చేయవద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ. 72వేల కోట్లను రైతుల ఖాతల్లో జమ కాకుండా అడ్డుకుంటున్న, మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ అవసరం రాష్ట్ర ప్రజలకు లేదన్నారు. ఆ పార్టీలో పదుల సంఖ్యలో ముఖ్యమంత్రులు ఉన్నారని, సీట్ల ప్రకటనలోనే గందరగోళంలో పడి పోయారని తెలిపారు. డోర్నకల్ నియోజక వర్గం లో అభ్యర్థి దొరక్క స్థానికేతరులను వెతుక్కొంటున్నారన్నారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్, బీజే పీలు గల్లంతేనన్నారు. 40 ఏళ్ల కాలంలో సమితి అధ్యక్షుడు మొదలు క్యాబినెట్ మంత్రిగా పనిచేసిన సమయంలోనూ మారుమూల గిరిజన తండాల్లోనే నివాసం ఉంటూ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల మూడుసార్లు నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో పర్యటించి రూ.1500 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. రూ.36కోట్లతో మరి పెడలో వంద పడకల ఆస్పత్రి, ఉల్లేపల్లిలో రూ. 15 కోట్ల హైలెవల్ బ్రిడ్జి, రూ. 20కోట్లతో పెద్ద ముప్పారం పాలేరు బ్రిడ్జి నిర్మాణంతో పాటు తారు రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను చైతన్యం చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుత్ రావు, ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సింధూ రాకుమారి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ పీ గుగులోత్ వెంకన్న, జిల్లా మైనార్టీ నాయకుడు అయూబ్ పాషా, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, సర్పంచ్, ఎంపీ టీసీల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీను, రఘు, రాగం రమేశ్, పిట్టల ధనుంజయ, చిర్రబోయిన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

పెద్దవంగర, నవంబర్ 1 : కాన్వాయి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కర్ర అశోక్‌రెడ్డి తల్లి కోమలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. బీఆర్ఎస్ నాయకులు మృతురాలికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి సోమేశ్వర్‌రావు, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కమలాకర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు కుమార్ యాదవ్, ఉప సర్పంచ్ చంద్రయ్య, నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



కాన్వాయి గూడెంలో బీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# విపక్షాలకు అధికారం ఇస్తే రాష్ట్రం ఆగం..

### బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్

పెద్దవంగర, నవంబర్ 1: విపక్షాలకు అధికారం ఇస్తే రాష్ట్రం ఆగమవుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరాం సంజయ్ అన్నారు. బుధవారం మండలంలోని గంట్లకుంట, కాన్వాయిగూడెంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గంట్లకుంటలో స్థానిక సర్పంచ్ చింతల భాస్కర్‌రావు కళాకారు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మొద్దన్నారు. ఆ పార్టీలు అధికారం వస్తే అంధకారమేనన్నారు. నిత్యం ప్రజలతో ఉండే మంత్రి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల కరుణ, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జిలు గోపాల్‌రావు, సోమేశ్వర్‌రావు, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సోమారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కమలాకర్‌నాయక్, మాజీ మండల అధ్యక్షుడు యాదగిరిరావు, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామియాదవ్, ఉప సర్పంచ్ చంద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు సుధీర్‌కుమార్, సునీల్‌రెడ్డి, జ్ఞానేశ్వరచారి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### గుండె నిండా అభిమానం

బయ్యారం : సీఎం కేసీఆర్‌పై తనకు ఉన్న అభిమానాన్ని ఓ దివ్యాంగుడు చాటుకున్నాడు. బుధవారం ఇల్లందులో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు గంధంపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు రాంబాబు తన త్రిచక్ర వాహనానికి గులాబీ జెండా కట్టి తరలి వెళ్లాడు. ఇది చూసిన పలువురు స్థానికులు సీఎం కేసీఆర్‌పై తనకున్న అభిమానంపై చర్చించుకున్నారు.



పెద్దవంగర : గంట్లకుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కేసీఆర్ సభకు వెళ్తున్న దివ్యాంగుడు రాంబాబు